# దయ్యం

వి.వి.బి.రామారావు

"నాలుగైదు రోజులనుంచీ అడగాలను కుంటూనే ఉన్నాను. ఇంటికెళ్ళేసరికి అది అడుగుతోంది. నాకు గుర్తుండడంలేదు.'' శేఖర్ సైకిల్ తాళంవేస్తూ అన్నాడు.

''ఏమిట్రా అది?''

''పద చెబుతా!''

రాయుడూ, శేఖర్ ఇద్దరూ సైకిళ్ళెక్కారు.

''మా చెల్లెమ్మేమైనా, పండడ...'' శేఖర్ అడిగాడు.

''వస్ అదా! పండడా, నాబొందా, ఏదో పుణ్యానా అంటూ ఈ ఇంట్లోకి వచ్చాం... రోజా గాడవే... ఇక్కడేం వచ్చిందో ఏదో పరధ్యానంలో ఉంటోంది''

''అలాగా! ఆరోగ్యం బాగా లేదేమో. ఆదేమైనా తెలుసుకున్నావా?''

''ఆరోగ్యానికేం మహారాజులా ఉంది....''


''మరేమిటా చింత?''

''..........''

''ఉండ్రా నాయనా!'' పువ్వుల కొట్టు దగ్గర ఆగి రెండు పొట్లాలు విడివిడిగా కట్టించి—''నా చెల్లాయికిదివ్వు... దోహదక్రియలు కొంచెం చేస్కో!'' అంటూ నవ్వుతూ భుజంమీద తట్టాడు శేఖర్.

—రాయుడు తీసుకొచ్చిన పూపొట్లం అందుకుని గుండెలమీద కప్పుకుంటూ ''నాకేదో భయంగా ఉంటుందండీ!'' అంది జానకి.

''నీకు పిల్లి అంటేనే భయం. నీ భయానికెక్కడికి...'' అనేసి, ఆమె గొంతులోని ఒణుకు






అప్పటికి గ్రహించి భార్యవంక చూశాడు సుబ్బారాయుడు.

జానకి కళ్ళు చాలాసేపు ఏడ్చినట్టు ఎర్రగా ఉబ్బి ఉన్నాయి. చెంపలమీద కన్నీటి చారికలు ఉన్నాయి.

"ఏమైంది?" కొంచెం విసుగుతో అడిగాడు రాయుడు. రాయుడికి అసలే నాస్త్రీలు గిట్టని అనేక విషయాల్లో ఏడుపు భరించటం ఒకటి. దీనికి కారణం ఏడ్చి లాభం లేదన్న వివేచనే కాదు. ఆమె ఏడుపుకి తనే కారణమన్న తపన... ఆమెను భార్యగా స్వీకరించి ఆమె కంట తడిపెట్టించే సంఘటన రాకుండా వారించలేకపోవడమనే ఫెయిల్యూర్....

"ఏమయింది జానకీ...." కొంచెం బుజ్జగింపు మేళవించి మరోసారి అడిగాడు.

"ముఖం కడుక్కురండి! ముందు కాఫీ తాగి తరువాత మాట్లాడుకుందాం!"

"చంపావ్. ఇందులో సస్పెన్స్ ఒకటా!" నవ్వబోయి ఆమె ముఖం చూసి అది బయటకు రాక పెరట్లోకి వెళ్ళి ముఖం తుడుచుకుంటూ లోపలి కొచ్చాడు. ఇల్లంతా శుభ్రంగా సర్ది ఉంది... మరి ఏడుపెందుకు చెప్మా అని ఆలోచనలో పడి మంచం మీద మెల్లగా సాగేరాడు.

"కాఫీ తీసుకోండి!"

"ఆ!"

"మీకేమిటండీ ఈ పరాకు...."

"కారణాలేవైతేనేం నాలుగు ఆర్నెల్ల పాపం వారు మీరూ. వీరు వారూ కావడంలో ఆశ్చర్యమేం ఉంది.... ఇలాగా!"

"బావుంది.... కాఫీ తాగండి!"

"అయిపోయింది గా, ఇక చెప్పు...."

"నాకేదో భయంగా ఉందండీ....."

"అది ఇంతకు ముందే చెప్పావ్!"

"ఇలా రండి.." చెయ్యి పట్టుకుని దేవుడి పెట్టె దగ్గరికి తీసుకెళ్లి కిందకు వంగి కుంకం భరిణ మీద మూతతీసి చేతికిచ్చింది.

"అరెరె! ఇందులో కుంకుం పూర్తిగా..."

"నిన్ననే నిండుగా వేశాను... ఇప్పుడు చూశారా కడిగేసినట్టుంది. నాకు కుడికన్ను తెగ అదురుతోంది.. ఈ ఇల్లు మనకొద్దండీ! దిగుతున్నప్పుడే ఏదో మనసులో వెలితి.... 'ఆ ఇంట్లోనా దిగుతున్నారు?' అని ఆ ఎదురింటావిడ అంటే ఏమిటో అనుకున్నాను. ఇది మంచిల్లు కాదని చెబితే మీరు వినరని తెలుసు."

"సరేలే ఆ గొడవంతా ఎందుకు కాని. నువ్వు భరిణ —అదే ఖాళీ భరిణ ఎప్పుడు చూశావ్!"

"ఇందాకేనండీ....."

"అంటే పొద్దున కానీ, నిన్న సాయంకాలం కాని."

"అబ్బ అవన్నీ నాకు జ్ఞాపకం లేదు కాని భరిణ ఖాళీ అయిపోయింది. అశుభసూచకం...."

"నిన్న మనింటికెవరొచ్చారు"

"పనిమనిషి తప్ప ఇంకెవరూ రాలేదు...."

"అంతేనంటావా, బాగా గుర్తు తెచ్చుకో!"

"శేఖర్‌గారి బంధువు. మూర్తి...."

"అబ్బే అతనేం అట్లాంటి వాడుకాదు..ఇల్లొక సారి చూసి వెళ్లి ఉంటాడు. నాకు బజార్లో కనబడి మన ఇంటినుంచే వస్తున్నానని చెప్పాడు. నేనూ

సరిపోతారు. అసలికీ, కుంకం భరిణకీ సంబంధం ఇంపాసిబుల్.... పనిమనిషి....''

''ఛ! ఛ! అదెందుకు అంతవరకూ వస్తుంది? అయినా కుంకం దొంగిలిస్తుందా? కాకపోతే మొన్ననే కట్టుకున్న నెమిలికంఠం రంగు జరీచీరను చూసి ముచ్చట పడిందనుకోండి. దాని ఒంటిమీదయితే మెరిసిపోతుందట... పోనీ కొన్నాళ్ల వాడి దానికే ఇచ్చేస్తానన్నాను...''

''బావుంది... ఇంకా చేరి నెలకాలేదు. అప్పుడే చీరెలూ సారెలూనా? పోనీ ఎలుకలు?''

''మూత పెట్టే ఉంది కదండీ. ఒకవేళ మూత తీసి ఉండి ఉంటే ఎలుక తోసేస్తే కుంకుమ కింద పడి ఉండాలి కదా!''

—రాయుడు అక్కడ లైటువేసి లేమమీదంతా చూశాడు.. కుంకం వలికినట్టే లేదు.

—భరిణలోంచి మటుమాయమైన కుంకుమ గురించే జానకి తీవ్రంగా ఆలోచిస్తోందన్న విషయం రాత్రి పడుకునే వరకూ రాయుడికి తెలియలేదు...

పక్కకి చేరి చెయ్యి వెయ్యబోతే 'పడుకోనివ్వరూ' అని విదిలించడంతో రాయుడికి విషయం గుర్తొచ్చింది.

తనూ ఆలోచనలో పడి అటూ ఇటూ దొర్లుతూనే ఉన్నాడు నిద్రరాక. పదకొండు తరవాత అరగంటా విన్నాడు పక్కవాళ్ళ గడియారం కొట్టడం.

—ధబ్బున పెద్ద చప్పుడయింది.

''అమ్మో!' అంది జానకి.

లేచి లైటువేసి పెరటి తలుపు గడియ తీశాడు రాయుడు. అప్పటికే ఇంటిగలాయన బయటకు వచ్చాడు.

పెరడంతా ఏదో కొత్తగా, వెలితిగా కనపడుతోంది.

''ఏమైంది సార్!'' ఇంటాయన్ని రాయుడు అడిగాడు.

''గో.....గో.....గోడ'' అని ఆగిపోయాడాయన.

నిలువుగా, నిటారుగా బారుగా ఉండే గోడ వెల్లకిలా పడుకుని ఆకాశంలో నక్షత్రాలు లెక్కపెడుతున్నట్టుంది.

''గోడ... పడిపోయిందా?'' రాయుడు చాలా ఆశ్చర్యపోయాడు. కొత్త ఇల్లు.. సంవత్సరంలోపుగా కట్టబడిన పెరటిగోడ... ఈ చివరి నుంచి ఆచివరికి ఒక పళాన్న ధబేలుమని పడిపోయింది ఎవరో తన్నేసినట్టు.

—జానకి ఎలా ఉందో అని వాళ్ళ తర్జన భర్జనలు వినిపించుకోకుండా లోపలికొచ్చేశాడు తలుపువేసేసి.

ముసుగుతన్ని పడుకుంది జానకి.


''జానీ!'' బోల్డు జాలితో పిలిచాడు.

ముసుగు కింద కొంచెం కదలిక.

''భయం లేదు జానీ, లే... పెరట్లో...''

''ఈ ఇంట్లో ఇక ఉండద్దండీ... నామాట వినండి... నేను మిమ్మల్ని ఎప్పుడూ ఏదీ అడగలేదు. అచ్చటలూ, ముచ్చటలూ తీర్చమన లేదు..''

''నిజమేననుకో... ప్రాణ స్నేహితుడు శేఖర్‌గాడి ఇంటికి దగ్గర... కొత్త ఇల్లు.. కొండంత పలుకుబడిని ఉపయోగించి సంపాదించిన వాటా. ఇంటి




వాళ్ళు మన వాళ్ళు.. మర్యాదస్తులు. మంచివాళ్ళు. కాస్త ఎగిరితే అందుబాటులో ఉన్న అద్దె... ఇది కాలదన్నుకుని పోతే....''

''బతికుంటే బలుసాకు... కొత్త ఇల్లు కాకపోతే పోయె! మనకేం పదిమంది రాకా, పోకా లేదుగా... గదీ వంటిల్లూ చాలు... వాళ్లతో అనకండి కానీ సాధ్యమైనంత వేగం....''

''నువ్ తొందరపడకు జానీ! నేను ఆలోచిస్తాగా.''

''మీరు ఎంతయినా చించుకోండి.. నేనుమాత్రం రాత్రిళ్ళు ఈ ఇంట్లో....''

—జానకి అలా కోసం తెచ్చుకోడం రాయుడికి ఏమాత్రం నచ్చలేదు. కాసేపు ఆలోచించాడు. మళ్ళీ ప్రారంభించాడు.

''అనగానే దొరకడానికి ఇదేం సబ్బా, దువ్వెనా?... అయినా వెదుకుతా, పోనీ రేపే ప్రారంభిస్తా, సరేనా?''

—ఎలాగో వోదార్చి నిద్రకుపక్రమించాడు.

—తెల్లారి కాఫీ తాగుతూనే శేఖర్ దగ్గరికి వెళ్ళి జరిగినదంతా చెప్పాడు. శేఖర్ మాటమీద ఇల్లు ఇచ్చిన స్నేహితుడు... తన ఇంటికి వో వంకపెట్టి వెళ్ళిపోతుంటే ఏమనుకుంటాడోనన్న అనుమానం వ్యక్తం చేశాడు.

''నిజమేరా! నీమాటమీద ఇంత మంచి ఇల్లు దొరికింది... నీకూ మా ఇంటిగలాయనకీ ఉన్న స్నేహం వల్ల నీమాట కాదనలేక ఇచ్చాడాయన.... మనమధ్య ఉన్న స్నేహాన్ని బట్టి నువ్ అతన్ని నోరు విడిచి అడిగావ్... అంతా బాగానే ఉంది. కాని ఆ ఇంట్లో దయ్యం ఉందంటోంది మా ఆవిడ..... గోడ కూలడం ఆశ్చర్యంగాలేదూ. ఇంకా నయం అర్ధరాత్రి కూలిపోయింది కాబట్టి సరిపోయింది. అదే పగలైతే అటు ఉన్నవాళ్ళెవరికైనా నవజీవ సమాధేకదా! ఇక కుంకం సంగతి తీసుకో... అసలు జానకి ఏమంటోందో తెలుసా... ఇప్పుడు ఇల్లున్న జాగాలో, సరిగా మా దేవుడి పెట్టె ఉన్న చోటులో ఒక పాక ఉండేదట. అక్కడ ఒకమ్మాయి ఉరివేసుకుని చచ్చిపోయిందట... ఇదంతా మా ఆవిడ చెప్పిందనుకో! నాకయితే ఈ దయ్యాలూ, పిశాచాలూ వీటితో ఏమాత్రం నమ్మకం లేదు...ఎంత రేషనల్‌గా ఆలోచించమని చెప్పినా, ఎంత వాదించినా, జానకి మొండికేస్తోంది తప్ప నామాట ఖాతరు చేయడం లేదు... పోనీ ఆడవాళ్లు, వాళ్ల వాళ్ళు మాటాడుకుంటే బావుంటుందేమో. మీ ఆవిడ నొకసారి వచ్చి చెప్పమంటే—''

''నన్! దానికేం, తప్పకుండా పోతుంది..శేషూ..'' అంటూ శేఖర్ శేషుమణిని పిలిచి విషయం వివరించాడు.

''సరే లేరా, సాయంకాలం మనం ఆఫీసులో ఉన్న వేళప్పుడు ఏం జరగనట్టూ వోమారు చూడడానికి వచ్చినట్టూ వచ్చి చెబుతుంది. ఆ ఇల్లేమో మంచిది. మనకి ఆఫీసు మాత్రం అందుబాటులో ఉన్నది ఈ ప్రాంతాల్లో దొరకడం కష్టం... ఆ తరవాత నీ ఇష్టం....''

—శేఖర్ రాయుడిని సాగనంపాడు. సాయంకాలం ఐదవుతుండగా శేషుమణి జానకి ఇంటికి వెళ్ళింది.

''ఎలా ఉంది వదినా, ఏం సందడి చెయ్యలేదూ?'' అంటూ శేషుమణి పలకరించింది.

''ఏ సందడీ లేదు.. రండి.. చాలా రోజులకి.. నేనే వద్దామనుకుంటున్నా.. ఈ దయ్యాల కొంపలోంచి కదిలి రావడానికి కూడా వీలుపడం లేదు...'' బాధగా అంది జానకి.

ఈ వేళకి బాగా ముస్తాబై ఉండాల్సిన జానకి ఇంకా జిడ్డు మొహంతో, చింపిరి జుట్టుతో పనులు చేసుకునే చీరతో ఉండడం శేషుమణికి ఆశ్చర్యాన్ని కలిగించింది.

పెరట్లో నుండి పనిమనిషి—''చింతపండు పడెయ్యండమ్మా!'' అంది.

''కూచోండి వదినా! అలా మంచుండిపోయారు'' అంటూ చింతపండు వేసి వచ్చింది జానకి.

''అన్నగారు పొద్దున్న వచ్చారు...''

''చూడండి, ఈ చీర!''

—మీద పడేసింది జానకి. ఆరుచోట్ల బ్లేడుతో నిటారుగా గీట్లున్నాయి. ''ముచ్చటైన చీర, పెళ్లి

నాటిది. ఎంతో గారాబంగా వాడుకుంటున్నాను.. ఇది చూడండి...పెళ్ళి చూపుల నాటిది.. ఇదంటే మీ అన్నగారికి ఎంతో ఇష్టం...."

అదే అపన్నలోని మరో చీర చూపించింది.


—పనిమనిషి గిన్నెలు లోపల బోర్లించింది.

"ఇది ఆయనకే తెలియదు. నేనేమో మూర్ఖురాలినని అనుకుంటున్నారు. ఇలా రండి...."

పెరటిలోకి తీసుకెళ్ళి వేపచెట్టు చూపించింది. 'నిజానికిదివేపచెట్టు వి.ాదదయ్యం ఉంటుందని మా అమ్మ చెబుతూ ఉండేది... ఇక్కడ జరుగుతున్న సంఘటనలు చూస్తూ ఉంటే నాకు నుతి పోతోంది. లేస్తే వళ్ళు తిరుగుతున్నట్టుంటోంది. ఇందులోంచి బయట పడకపోతే ఆరోగ్యమూ దెబ్బతినేటట్టుంది"

వోదార్పు మాటలు, ధైర్యమూ చెప్పడానికి వచ్చిన శేషుమణికి ఏం మాటాడాలో తోచలేదు.

"కొబ్బరిచెట్టు వేళ్ళ...." అంటూ ప్రారంభించి ఇంకా ఏవో చెప్పబోతున్న ఇంటిగలావిడ మాట




వినిపించుకోకుండా "పదండి" అంటూ జానకి శేషుమణిని లోపలకు తీసుకు వెళ్ళిపోయింది.

"కొబ్బరి వేళ్ళు ప్రాకడం వల్ల గోడ పడిపోయిందని మనల్ని నమ్మించాలని ఆవిడ తాపత్రయం..."

"ఏమో నాకూ ఇదంతా అయోమయంగా ఉంది"

"మరో రాత్రి యిక్కడ మరి నాకు నిద్రరాదు... మీ అన్నగారికి అదే చెప్పాను... నాకు గుండెదడ, ఆయాసం వస్తున్నాయి.."

—మర్నాడు సాయంకాలానికల్లా మరో ఇల్లు చూసి మారిపోవాల్సి వచ్చింది రాయుడికి.

"బంగారంలాంటి చీరలు... పీలికలై పోయాయి. పోనీ యీమాత్రం నష్టంతో బయట పడ్డాం అంతే చాలు...." తృప్తిగా మరో ఇంటిలోకి వెళ్ళిపోయారు జానకీ, రాయుడూ.

ఎవరి పనుల్లో వారుండి పోవడం మూలాన్న ఇళ్ళు దూరమై పోయిన దగ్గర్నుంచీ ఒకరినొకరు తారసపడడం లేదు కూడా. వోరోజు సాయంకాలం ఆఫీసునుంచి ఇంటికి వచ్చి తీరికగా పేపరు చూస్తుండగా శేఖర్ బయట సైకిలు స్టాండు వేస్తుండడం కనపడింది రాయుడికి.

"రారా, రా! చాలా రోజులకి దర్శనం...జానీ! ఎవరొచ్చారో చూశావా?"

"రండి అన్నయ్యగారూ! పాపా, వదినగారూ కులాసా!"

"బావున్నారమ్మా! ఆఫీసులోనూ బయటా ఎక్కడా చిన్న కలవడం కాకుండా ఉంది. ఇలా వచ్చాను —అలా వెళ్ళి వద్దాం రా రా!"

రాయుడికి అర్థం అయిపోయింది ఏదో విశేషం ఉందని.

—షాన్ పోక చూంటూ అడిగాడు రాయుడు— "ఏమిట్రా విశేషాలు?"

"మావాడేం చేశాడో చూశావా! అనడానికిదూరపు బంధువేననుకో.... అయినా పరువు తీయడానికేం చెరపడానికే చేటపెయ్య...ఒక్కసారి ఆరుగురు వచ్చి పడ్డారు, మధ్య నా ఇంటిమీద.

"ఏమయిందేమిటి?"

"అసలు నాకు ముందే తెలుసు. ఈరోజుల్లో అది నిష్టూరమే మేలు. అందుకే ముందే చెప్పాను —వేరేగది తీసుకుని ఉండమని...ఆరూమ్‌లోవాళ్ళతో తగవులాడాడట. వాళ్ళ బట్టలన్నీ పెట్టెలలో అలా ఉండగానే బ్లేడుతో చీరేశాడు. వాళ్ళు వీడినిపుచీరేస్తామంటున్నారు. వాడు అయినవుదొరక్క నా ఇంటికొచ్చి పడ్డాడు... ఈమధ్యనే నో రెండొందలు పర్స్‌ మంటూ వచ్చాడు. వో పాతిక ఇచ్చిపంపాను.

"వాట్! బట్టలు బ్లేడుతో చింపేశాడా?"

"అవును... ఆరోజు నీ భార్య చీరలు... అందుకనే నీకు చెప్పాలని వచ్చాను.. ఈ వెధవకి ఆ పనిమనిషి మారీడుకీ...ఎన్నాళ్ళనుంచో... ఇంతకీ వాడలా చేస్తే నేనెలా బాధ్యుడ నవుతాను... పదిసార్లు చెప్పాను అవకాశం వచ్చినపుడల్లా. హైలా వచ్చీనులో ఉంటే మాత్రం ఆ మాత్రం పెద్ద తనహా తెచ్చుకోవద్దూ? నా పరువు తీసేస్తున్నాడు భ్రష్టుడు."

—రాయుడు దీర్ఘాలోచనలో పడ్డది తనమీద జాలితో ననుకొని పొరబడ్డాడు శేఖర్.

"పోన్లేరా... బంగారంలాంటి ఇల్లు ఖాళీచేసేశాను అంత మంచి వసతులున్న ఇల్లు మన ఖర్మ మన కెలావిల్లుస్తుందీ. ఇప్పుడు ఈ ఇల్లు సందులో ఉంది. మీ చెల్లెలు ప్రశాంతంగా ఉందని ముందు అంది కాని ఇప్పుడు మూతినీళ్ళు తోడుకోవాలి. కొబ్బరినీళ్ళలా ఉంటాయన్నారు. ఇప్పటికి కొంచెం అలవాటు పడింది...."

రాయుడు తనగోడు తాను వెళ్ళబోసుకుంటున్నాడు:

"..వాళ్ళవే కాదు, ఇంటావిడ చీరలకీ అదేగతి పట్టించాడట.."

"వాడికేదయినా పిచ్చి పట్టిందా?"

"పిచ్చా, పాడా! మోహినీ పిశాచి.. ఆ మారీడు కాక ఇప్పుడు మరొకర్తె ఉందట... పిక్కలా ఉంటుందన్నారు వాడి రూమ్‌మేట్స్...."

"అంటే నేను ఆ ఇంట్లో దిగక ముందు నించీ....'

"అందుకే మీ ఇంటికి వచ్చేవాడు... కాకపోతే నీమీద ప్రేమా?" ఎందుకో ఆ వాక్యం కొంచెం మనసుని కెలికినట్లయింది రాయుడికి.

"ఆగాగు... అయితే నా ఇంట్లో కుంకం ఖాళీ అవడానికీ మారీడుకీ మీ వాడికీ.... సంబంధం..."

"మహరాజులా ఉండవచ్చు...."

—శేఖర్ దగ్గరి నుంచి రాయుడు నేరుగా ఇంటికి పరుగుతో వచ్చాడు. తన కొత్త ఇంటి మలుపుదగ్గర ఎదురయ్యాడు మూర్తి. పలకరించకుండా తప్పించుకొని వెళ్ళిపోయాడు. వీడు ఇటెందుకు వచ్చాడు చెప్మా! అనుకుంటూ వీధి గుమ్మం వంక చూశాడు. అప్పుడే తలుపు లోపల గడియ పెట్టబడుతోంది.

"ఏయ్ తలు తీయ్!" అంటూ లోపలికి వచ్చి.. "జానీ. ఇది విన్నావా! నీ కడుపు బంగారంగానూ. దయ్యమూ లేదు, పీడాలేదు. లక్షణమైన ఇల్లు.. ఇల్లు మీద అభాండం లాంటివివేసి ఖాళీ చేయించేశావ్ మన దయ్యానికీ శేఖర్‌గాడి బంధువు మూర్తికీ సంబంధం ఉంది...."

"అంటే?"

"దయ్యం ఎవరో తెలుసా వాడి చుట్టం, మన పనిమనిషి మారీడు...."

"ఇద్దరూనా?"

"వాళ్ళిద్దరికీ ఏదో సంబంధం..."

"నేనలాంటి కబుర్లు నమ్మను. ఆ అబ్బాయి లక్షణంగా ఉంటాడు. ఏదో ఉద్యోగం చేసుకుంటున్నాడు మీరు లేనప్పుడు నాలుగైదు సార్లు వచ్చాడు. అతనికేం ఖర్మ, పనిమనిషి కంటే మరోహర్తె దొరక్కపోతుందా?...."

"కాదే, శేఖర్..."

"ఇలాంటి కబుర్లు నాకు చెప్పకండి. గోడకూడా అదే తోసేసిందా? లేక ఆ కుర్రాడు తోసేశాడా?"

—రాయుడు వాదించలేదు కానీ ఏవో ఆలోచనలో పడ్డాడు. నాలుక చివరివరకూ వచ్చింది ప్రశ్న. కాని దయ్యాల మీద నమ్మకం కుదదనుకుంటూ పిశాచం బారిన పడడం అవివేకమనుకొని మనసు దిటవు చేసుకుని ప్రశ్నను పెదవి దాట నివ్వలేదు. *